https://teluguislam.net

# తౌహీద్ విశ్వాసం - ముంకిర్, నకీర్‌ల ప్రశ్నలు

## 129వ అంశం :

స్వచ్ఛమైన తౌహీద్ విశ్వాసం మాత్రమే దూతల ప్రశ్నోత్తరాల్లో విజయం తెచ్చిపెడుతుంది.

عَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ رَضِیَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِیِّ ﷺ قَالَ ((اِذَا اُقْعِدَ الْمُؤْمِنُ فِیْ قَبْرِهٖ
اُتِیَ ثُمَّ شَهِدَ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ وَاَنَّ مُحَمَّدً رَسُوْلُ اللّٰهِ فَذٰلِکَ قَوْلُهٗ : ﴿یُثَبِّتُ اللّٰهُ الَّذِیْنَ
آمَنُوْا بِالْقَوْلِ الثَّابِتِ﴾ رَوَاهُ الْبُخَارِیُّ ،،

హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: సమాధిలో విశ్వాసి కూర్చోబెట్టబడినప్పుడు అతని దగ్గరికి (దూతలు) వస్తారు. అప్పుడు విశ్వాసి "అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. ముహమ్మద్ (సల్లం) దైవప్రవక్త" అని సాక్ష్యమిస్తాడు. "ఒక స్థిరమైన వాక్కు ఆధారంగా ఇహలోకంలోనూ, పరలోకంలోనూ విశ్వాసులకు అల్లాహ్ నిలకడను ప్రసాదిస్తాడు" అన్న దైవ సూక్తి (ఇబ్రాహీమ్ సూరా 17వ సూక్తి)కి భావం ఇదే. (బుఖారీ)[1]

## 130వ అంశం :

సమాధిలో ముంకిర్ నకీర్ దూతల వల్ల కలిగే భయాందోళనల నుంచి తౌహీద్ వచనం మాత్రమే కాపాడగలదు.

عَنْ اَبِیْ سَعِیْدِ نِ الْخُدْرِیِّ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ بَعْضُ الْقَوْمِ یَا رَسُوْلَ اللّٰهِ مَا اَحَدٌ
یَقُوْمُ عَلَیْهِ مَلَکٌ فِیْ یَدِهٖ مِطْرَاقٌ اِلَّا هُبِلَ (هَلَکَ) ؟ فَقَالَ رَسُوْلُ اللّٰهِ ﴿یُثَبِّتُ اللّٰهُ الَّذِیْنَ
آمَنُوْا بِالْقَوْلِ الثَّابِتِ فِی الْحَیٰوةِ الدُّنْیَا﴾ رَوَاهُ اَحْمَدُ (صحیح)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: ప్రజలు (సమాధి శిక్ష గురించి విని) "దైవ ప్రవక్తా! తల దగ్గర దూత గద తీసుకొని నించుంటే ఆ మనిషి భయాందోళనలతో (స్పృహ తప్పి) మట్టి బొమ్మలా అయిపోతాడు. (ఇక అతను సమాధానం ఏం చెప్పగల్గుతాడు?)" అని అడిగారు. అందుకు ఆయన "అల్లాహ్ ఇహలోకంలోనూ, పరలోకంలోనూ విశ్వాసులకు కలిమయె తొయ్యిబా చలువతో నిలకడను ప్రసాదిస్తాడు" అని చెప్పారు.

(అహ్మద్ -సహీహ్)[2]

---

1) కితాబుల్ జనాయెజ్ బాబు మా జాఅ ఫీ అజాబిల్ ఖబ్రి
2) అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ నాల్గో సంపుటి 5219వ హదీసు

https://teluguislam.net



عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ: قُلْتُ يَا رَسُوْلَ اللّٰهِ ﷺ، تُبْتَلٰى هٰذِهِ الْاُمَّةُ فِيْ قُبُوْرِهَا، فَكَيْفَ بِيْ وَ اَنَا اِمْرَاَةٌ ضَعِيْفَةٌ ؟ قَالَ : ﴿ يُثَبِّتُ اللّٰهُ الَّذِيْنَ آمَنُوْا بِالْقَوْلِ الثَّابِتِ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَ فِي الْآخِرَةِ﴾ (ابراهيم: 27) رَوَاهُ الْبَزَّارُ (حسن)

హజ్రత్ ఆయిషా (రజి) అన్హా కథనం: నేను దైవప్రవక్త (సల్లం)ను "దైవప్రవక్తా! ప్రజలు సమాధుల్లో పరీక్షించబడతారు కదా! నేను ఓ అబలను. నా పరిస్థితి ఎలా ఉంటుంది?" అని అడిగాను. అందుకాయన "అల్లాహ్ విశ్వాసులకు తౌహీద్ వచన చలువతో ఇహలోక జీవితంలోనూ, సమాధిలోనూ నిలకడను ప్రసాదిస్తాడు." అని చెప్పారు. (బజ్జార్ - హసన్)[1]

## 131వ అంశం:

విశ్వాసులు తౌహీద్ వచన చలువతో ముంకిర్ నకీర్ ప్రశ్నలకు చాలా ప్రశాంతంగా జవాబు చెప్పగల్గుతారు.

عَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( وَ يَاْتِيْهِ مَلَكَانِ فَيُجْلِسَانِهِ، فَيَقُوْلَانِ لَهُ : مَنْ رَبُّكَ ؟ فَيَقُوْلُ رَبِّيَ اللّٰهُ ، فَيَقُوْلَانِ لَهُ : مَا دِيْنُكَ ؟ فَيَقُوْلُ دِيْنِيَ الْاِسْلَامُ. فَيَقُوْلَانِ لَهُ : مَا هٰذَا الرَّجُلُ الَّذِيْ بُعِثَ فِيْكُمْ ؟ قَالَ فَيَقُوْلُ : هُوَ رَسُوْلُ اللّٰهِ . فَيَقُوْلَانِ : وَ مَا يُدْرِيْكَ ؟ فَيَقُوْلُ : قَرَأْتُ كِتَابَ اللّٰهِ فَآمَنْتُ وَ صَدَّقْتُ )) زَادَ فِيْ حَدِيْثِ جَرِيْرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ فَذٰلِكَ قَوْلُ اللّٰهِ عَزَّوَجَلَّ ﴿يُثَبِّتُ اللّٰهُ الَّذِيْنَ آمَنُوْا بِالْقَوْلِ الثَّابِتِ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَ فِي الْآخِرَةِ﴾ رَوَاهُ اَبُوْدَاوُدَ (صحيح)

హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: సమాధిలో (విశ్వాసి దగ్గరికి) ఇద్దరు దూతలు వస్తారు. అతన్ని కూర్చోబెట్టి "నీ ప్రభువు ఎవరు?" అని అడుగుతారు. అందుకతను "నా ప్రభువు అల్లాహ్" అని సమాధానం చెబుతాడు. తర్వాత వారు "నీ ధర్మం ఏది?" అని అడుగుతారు. అందుకతను "నా ధర్మం ఇస్లామ్" అని చెబుతాడు. ఆ తర్వాత వారు "మీ మధ్యన (దైవప్రవక్తగా) పంపబడిన వ్యక్తి గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అని అడుగుతారు. అందుకతను "ఆయన దైవప్రవక్త" అని చెబుతాడు. దూతలు మళ్ళీ "ఈ విషయాలన్నీ నీకు ఎలా తెలిశాయి?" అని అడుగుతారు. అందుకతను "నేను దైవ గ్రంథం చదివాను. దాన్ని విశ్వసించాను. ధృవీకరించాను" అని చెబుతాడు.

---

1) అత్తర్గీబ్ వత్తర్హీబ్, నాల్గో సంపుటి 5218వ హదీసు.

https://teluguislam.net



జరీర్ (రజి) హదీసులో ఈ వాక్యాలు అదనంగా ఉన్నాయి: “అల్లాహ్ విశ్వాసులకు కలిమయె తొయ్యిబా ఆధారంగా ఇహలోక జీవితంలోనూ, పరలోక జీవితం (సమాధి)లోనూ నిలకడను ప్రసాదిస్తాడు” అన్న దైవసూక్తికి భావం ఇదే.

(అబూదావూద్ - సహీహ్)[1]

## 132వ అంశం :

కలిమయె తొయ్యిబాకు సంబంధించిన సూక్తి ప్రత్యేకంగా సమాధి శిక్ష గురించే అవతరించింది.

عَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ ﴿يُثَبِّتُ اللّٰهُ الَّذِيْنَ آمَنُوْا بِالْقَوْلِ الثَّابِتِ ......﴾ (سوره ابراهيم : 27) قَالَ نَزَلَتْ فِيْ عَذَابِ الْقَبْرِ يُقَالُ لَهُ مَنْ رَبُّكَ فَيَقُوْلُ رَبِّيَ اللّٰهُ وَنَبِيِّيْ مُحَمَّدٌ ﷺ فَذٰلِكَ قَوْلُهُ عَزَّوَجَلَّ ﴿يُثَبِّتُ اللّٰهُ الَّذِيْنَ آمَنُوْا بِالْقَوْلِ الثَّابِتِ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَفِي الْآخِرَةِ﴾ رَوَاهُ مُسْلِمٌ

హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: “అల్లాహ్ విశ్వాసులకు కలిమయే తొయ్యిబా ఆధారంగా... అన్న సూక్తి సమాధి శిక్ష గురించి అవతరించింది. (సమాధిలో) మృతుణ్ణి “నీ ప్రభువు ఎవరు?” అని అడిగితే, దానికతను “నా ప్రభువు అల్లాహ్. నా ప్రవక్త ముహమ్మద్ (సల్లం)” అని చెబుతాడు. “అల్లాహ్ విశ్వాసులకు కలిమయె తొయ్యిబా ఆధారంగా ఇహలోక జీవితంలోనూ, సమాధి జీవితంలోనూ నిలకడను ప్రసాదిస్తాడు” అన్న దైవసూక్తికి భావం ఇదే.

(ముస్లిం)[2]

1) కితాబుస్సున్నహ్ బాబున్ ఫిల్ మస్అలతి ఫిల్ ఖబ్రి వఅజాబిల్ ఖబ్రి (3/3979)
2) కితాబుల్ జన్నతి వసిఫతిహీ బాబు అర్జిల్ మఖ్అది అలల్ మయ్యితి వ అజాబిల్ ఖబ్రి